డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా లింగస్వామి



నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కట్ట లింగస్వామిని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఈనెల 24, 25 న చిట్యాల మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు యువత, నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు నిరుద్యోగ యువతతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

చిట్యాలలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-చిట్యాల



మహబూబాబాద్ రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సోమవారం చిట్యాల వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ జడల ఆది మల్లయ్య, పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెల్ల లింగస్వామి ,సింగిల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, నాయకులు కొలను వెంకటేష్, గోధుమగడ్డ జలందర్ రెడ్డి ,ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

- 2,3,4 తేదీలలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలి
- జిల్లా కమిటీ సమావేశంలో ఎస్ .వీరయ్య

నవతెలంగాణ- మిర్యాలగూడ

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని, దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు పాలకులు అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే కష్ట జీవుల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మతం పేరిట ప్రజల్లో విద్వేషాలు సృష్టించి ప్రజా సమస్యలు పక్కా దారి పట్టే విధంగా పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ లో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు.డిసెంబర్ 2న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి మార్కెట్ పాలక మండలి కృషి చేయాలి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



నవతెలంగాణ -హాలియా

రైతు సంక్షేమానికి, గిట్టుబాటు అందించేందుకు మార్కెట్ పాలక మండలి కృషి చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మార్కెట్ యార్డులో నిర్వహించిన మొట్టమొదటి పాలక మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి నావంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రైతులు పం డించిన దాన్యం, అపరాలు. పత్తి తదితర పంటలకు ప్రభుత్వం అందించే మద్దతు ధర వారికి అందించేందుకు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా రూ.5 కోట్లతో మార్కెట్ యార్డులో సీసీ డ్రైనేజీలు, అదనపు మార్కెట్ గోదాంలు, పెద్దవూర సబ్యార్డ్లో కవ ర్షల్ కాంప్లెక్స్ ఏర్పాటు, మట్టిని నింపడం, తిరుమలగిరి సబ్యార్డ్లో వేబ్రిడ్జి ఏర్పాటుపై చర్చించి పాలక మండలి ఆమోదించారు. అదే విధంగా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తెట్టెకుంట గోదాం వరకు రోడ్డు ఏర్పాటు చేయ డానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ తుమ్మలపలి. చంద్రశేఖరెడ్డి, వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్రెడ్డి, తహసీల్దార్ రఘు, నె క్రటరీ వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఈడయ్య గౌస్, రఘు, మంగమ్మ, రాము, శంకర్, పాండునాయక్. లక్ష్మయ్య, సిబ్బంది, సైదులు, బలీల్, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ధాన్యం చెక్ పోస్ట్ తనిఖీ



నవ తెలంగాణ-దామరచర్ల

ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అడ్డుకునేందుకు మండలంలోని వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు ధాన్యం చెక్‌పోస్టును సోమవారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యం లారీలని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వొద్దని చెప్పారు.ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలన్నారు. ధాన్యం లోడ్‌తో వచ్చే లారీలను మాత్రం తిరిగి వెనక్కి పంపాలన్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జవహర్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ క్రీడలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు ఎంపిక




నవతెలంగాణ- చిట్యాల

మున్సిపాలిటీ పరిధిలో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు నవంబర్ 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం లో ఉమ్మడి నలగొండ అండర్ 14 హాకీ పోటీలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు రాధరపు భవ్య శ్రీ , పోకల ప్రీతి జెస్సీ, కాసుల తన్విశ్రీ షేక్ సోను సోహెల్, స్టాండ్ బైలో అగు దివ్య బాను, ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు, నవంబర్ 28, 29, 30 తేదీలలో హుజూరాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలకు మానసిక ఎదుగుదల, ఉంటుందని స్నేహభావాన్ని పెంపొందిస్తారని క్రీడల వల్ల సమాజంలో సత్సంబంధాలను నిలుపుకునే విధంగా విద్యార్థులను తయారు చేస్తాయని వీటితో పాటు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీరా అనిల్ కుమార్ రెడ్డి , పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, , ఏఓ. పోలా గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -మునుగోడు



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు మేకల ప్రమోద్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత ముందంజలో ఉండాలని సూచించారు. . ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు , నియోజవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు అబ్బనబోయిన రామ్ యాదవ్ , జాల మనీ , బోయపర్తి ప్రసాద్ , రిషి గౌడ్ , జిట్టగోని సైదులు , మోగుదాల శివ రేంజ్యా నాయక్ , లింగస్వామి , దుబ్బ ప్రభాకర్ , దోటి మహేష్ , చేపూరి రవీందర్ తదితరులు ఉన్నారు .

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి





నవతెలంగాణ-నకిరేకల్

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థానిక ఎమ్మెల్యే విద్యా వాలంటీర్లతో పాటు, ప్రత్యేక టీచర్లను ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో సహకరించి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఇంగ్లీష్ మీడియం లో సైతం విద్యార్థులను అన్ని అంశాలలో నూటికి నూరు శాతం తీర్చిదిద్దేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు టాయిలెట్స్ ను కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ విద్యాపరంగా నకరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండవ స్థానంలో ఉందన్నారు పాఠశాల మరింత అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు. పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ మేకల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ప్రజలకు అందుబాటులోకి ఏరియాస్పత్రి : కలెక్టర్

త్వరలోనే నకిరేకల్ ఏరియాస్పత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు సోమవారం స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆస్పత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కండ్లకు సంబంధించి షుగర్, గ్లూకోమా వంటి అన్ని రకాల టెస్టులు చేయడం జరుగుతుందన్నారు. కిడ్నీ సమస్య వల్ల కూడా కంటిచూపు సమస్య వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు ముందుకు రావడం సంతోషమన్నారు. ఉచిత వైద్య శిబిరంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా విటమిన్- ఏ టాబ్లెట్లు అందించేందుకు పుష్పగిరి ఆసుపత్రి ముందుకు రావాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ పుష్పగిరి ఆసుపత్రి మంచి కార్యక్రమాలను చేపట్టడం సంతోషమన్నారు. ఇప్పటివరకు 25వేల కంటి ఆపరేషన్లు నిర్వహించారని, నకిరేకల్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ప్రతిరోజు 40 మందికి చొప్పున కంటి ఆపరేషన్లు చేసి ఇంటి దగ్గర దిగబెడతారని, అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ మాత్య, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఎండి గోవిందా హరి, మేనేజర్ రాజేష్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ శోభారాణి, మునిసిపల్ చైర్మన్ చౌ గోని రజిత శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



చదరంగం బాలల మేధో వికాసానికి పదును పెడుతుంది

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి
- ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ తో చెస్ ఆడిన సబ్ కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

చదరంగం బాలల మేధో వికాసానికి పదును పెడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఎస్బిఐ ఏడిపి బ్యాంకు సమీపంలో డైమండ్ చెస్ అకాడమీ ని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మేధస్సుకు పదును పెడుతుందన్నారు. విద్యతోపాటు చిన్నారులు విద్యార్థులు చెస్ క్రీడలు ఎంతోగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీ మా శెట్టితో కొద్దిసేపు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ చెస్ ఆడినారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) మాశెట్టి గీత. మాశెట్టి ధర్మ తేజ అఖిల (జర్మనీ) కావ్య, బింద శ్రీ, దర్శిని (న్యూజిలాండ్) తదితరులు పాల్గొన్నారు

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా వెంకట్

నవతెలంగాణ -దేవరకొండ



నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి లో ఆదివారం జరిగిన టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభ నూతన కమిటీ లో దేవరకొండ ప్రాంతానికి చెందిన గంటిల వెంకట్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వెంకట్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా దేవరకొండ టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ తరపున అభినందనలు తెలిపారు. వెంకట్ మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో టీఎస్ యుటిఎఫ్ సంఘం బలోపేతానికి మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాత్లావత్ శ్రీను, అంకురి సతీష్ మరియు ఉపాధ్యాయులు ఎం. తావురియా నాయక్, పి. శేఖర్, ముడి అంజయ్య, కే, లక్ష్మణ్ నాయక్ , పొట్ట ప్రేమయ్య, ఎన్. ప్రశాంత్, కే రవీందర్, కే. నిమ్మాలాల్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని దుబ్బాకాల్వ నుండి కొరటికల్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం ఉన్న పెద్ద వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మూడు కోట్ల 46 లక్షలు నిధులు మంజూరు కావడంతో సోమవారం పనులను ప్రారంభించారు. ఆ రహదారి వెంట ప్రయాణం చేసే వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప, కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి, చిలకరాజు నరసింహ, అరగంటి పాపయ్య, దండు నరసింహ, బొడ్డుపల్లి వెంకట్, యాదయ్య, కూరెళ్ళ యాదగిరి, పి సైదులు, బి చందు తదితరులున్నారు

విధుల్లో నిర్లక్ష్యచేస్తే కఠిన చర్యలు :ఎంఈఓ

నవతెలంగాణ-మిర్యాలగూడ

వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ బాలునాయక్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన షఉస్ అందించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారికి వంట వండే విషయంపై పలు సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అందుకు కావాల్సిన క్వాలిటీతో కూడిన సరుకులు వాడాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలని మధ్యాహ్న భోజనానికి ఉపాధ్యాయులకు ప్రత్యేక డ్యూటీలు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడేది .. కమ్యూనిస్టులు మాత్రమే

- సీపీఐ(ఎం) ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ- కేతెపల్లి

నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్ లో నిర్వహించిన ఆ పార్టీ 8వ మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ ఈ దేశాన్ని ఏలుతున్నే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నుల భారాలు మోపుతుందని విమర్శించారు. దిన దినం పెరుగుతున్నటువంటి వంట నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా తీవ్రస్థాయిలో పెరిగి పోతావుంది ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి అప్పుల బారిన పడతా ఉన్నారు, అందుకే నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేది ఒక కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందన్నారు. అందుకే లేబర్ కోడ్లను రద్దుచేసి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సీనియర్ నాయకులు బోళ్ల నరసింహారెడ్డి (మాజీ జెడ్పిటిసి)పాల్గొని ప్రసంగించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్తు మారయ్య, లక్కపాక రాజు , ఏళ్ల అశోక్ రెడ్డి, (మాజీ సర్పంచ్) రైతుసంఘం నాయకులు కోట లింగయ్య, గుండగాని భాగ్యమ, కూకుట్ల శోభన్, అల్లి ప్రభాకర్ ,పాల్వాయి కేశవులు, బండమీది అంజయ్య సుంకరి సత్తయ్య, చెరుకు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా చింతపల్లి లూర్దు మారయ్య



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా కేతేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి లోర్దు మారయ్య మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేతేపల్లి మండల కేంద్రంలోని నంద్యాల శ్రీనివాస్ రెడ్డి భవన్ లో ఆదివారం జరిగిన పార్టీ ఎనిమిదవ మండల మహాసభకు హాజరైనటువంటి ప్రతినిధులు మూడోసారి చింతపల్లి లూర్తు మారయ్యను న్నుకున్నారు .మండల కార్యదర్శి తో పాటు 15 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా బొజ్జ చిన్న . వెంకులు .లకపాక రాజు .ఏళ్ల అశోక్ రెడ్డి .కోట లింగయ్య .శ్రీను .చౌగోని నాగయ్య. చెరుకు సత్తయ్య .గుండ గాని భాగ్యమ్మ ..కర్ర బాలయ్య . కూకుట్ల శోభన్. వీరబోయిన చౌడయ్య ఊరు ఎల్లయ్య .గోలి ఎల్లయ్య. వంగూరి వెంకన్న.మొదలగు వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తనను మండల కార్యదర్శిగా మూడవసారి ఎన్నుకున్నందుకు పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని లోర్దు మారయ్య అన్నారు. పార్టీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

నేడు కార్మిక సంఘాల నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న అన్ని పట్టణ మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా. మల్లు గౌతమ్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, టీఎస్‌టీయూసీ జిల్లా నాయకులు చాంద్ పాషా లు తెలిపారు. సోమవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల కాల రాస్తుందని ఆరోపించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తీసుకురావాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి ప్రజల సంపదను దోచుకో తింటున్నారని ఆరోపించారు. కార్మిక కర్షిక రైతంగా ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుతుండేందుకు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు అన్ని సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిరసన తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు టి రామ్మూర్తి, ఎండి సయిాద్,ముదిరెడ్డి నర్శిరెడ్డి,వెంకన్న పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా బక్క శ్రీనివాస్ చారి

నవతెలంగాణ-మిర్యాలగూడ



నార్కట్‌పల్లిలో జరిగిన టీఎస్‌యూటీఎఫ్ ఆరో జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షునిగా బక్క శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యక్షులుగా నర్రా శేఖర్ రెడ్డి, బడుగు అరుణ, కోశాధికారిగా ఒడిత్య రాజు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్‌గా గేర నరసింహలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మిర్యాలగూడెం డివిజన్ కు చెందిన, మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, ఆడావత్ చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, కొమర్రాజు సైదులు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ మెంబర్ గా దాసరి ప్రభాకర్, క్రీడా కన్వీనర్ గా, బెడుదూరి సురేందర్ రెడ్డి ఎన్నుకున్నారు.. ఈ నూతన కమిటీని మిర్యాలగూడ టౌన్ శాఖ, రూరల్, దామరచర్ల, అడవిదేవలపల్లి, త్రిపురారం, నిడమనూరు, వేములపల్లి, శాఖల బాధ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారిగా రాచమల్ల రమాదేవి, వడిత్య రాజు





హాలియా: యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదరి,కోశాధికారులుగా మండలానికి చెందిన రామాదేవి మరియు వడత్య రాజులను ఎన్నుకున్నట్లు టిఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం తమ వంతుగా నిరంతరం పోరాటం చేస్తామని తమ ఎన్నికకు సహకరించిన యుటిఎఫ్ బాధ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరికి ఎంపిక పట్ల యుటిఎఫ్ అనుముల మండల శాఖ వారు వారికి అభినందనలు తెలియజేశారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నాగారం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు దేవరకొండ యాదగిరి కోరారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న జిల్లా మహాసభల కరపత్రాన్ని ప్రజలకు చూపిస్తూ ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేధావులు, ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ మూడవ మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అశోక్, ధనుష్, మల్లేష్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

- పలుమార్లు విన్నవించినా పట్టించుకోని వైనం

నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం మండలంలోని రామాపురం గ్రామం సర్వేనెంబర్ 190 భూభాగంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి.తరచూ ట్రాక్టర్ లు,కోత మిషన్లు, గడ్డిలోడ్లు తిరుగుతూ ఉంటాయి. గత సం వత్సరం గడ్డిలోడు ప్రమాదానికి గురైంది. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే స్తంభాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మునగాల

నవంబర్ 29, 30,డిసెంబర్ 1న సూర్యాపేటలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహా సభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు.సోమవారం అమరవీరుల స్మారకభవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 29నగాంధీ పార్కులో బహిరంగ సభను నిర్వహిస్తు న్నట్లు చెప్పారు.తెలంగాణ సా యుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగిన మునగాల మండలం నుండి బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో ప్రజలను సమీకరించా లేని సూచించారు.కేంద్రంలో 3వసారి బీజేపీ చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూల



విధానాలను కొనసాగిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని విమర్శించారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అసంతృప్తికి గురైందని తెలిపారు.తిరిగి అధికారంలోకి వచ్చి నకాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను విస్మరించిందన్నారు.ఒకటి రెండు తప్ప మిగిలిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని చెప్పారు.నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) పక్షాన ప్రజలు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరా ములు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, జూలకంటి విజయలక్ష్మి, దేశిరెడ్డి జ్యోతి,స్టాలిన్‌రెడ్డి, వెంకటాద్రి, బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, వెంకట్ కోటమ్మ, మామిడి గోపయ్య, మల్లారెడ్డి, రేఖ లింగయ్య, నందిగామ సైదులు, పిచ్చయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

60 ఫీట్ల రోడ్డులో విద్యార్థులకు మెరుగైన భద్రత

- నేరాల నివారణకు పోలీసుల - ప్రజల భాగస్వామ్యం ముఖ్యం
- సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

60 ఫీట్ల రోడ్డులో సీసీటీవీ కెమెరా ల ఏర్పాటుతో విద్యార్థుల రాకపోకలు, వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆక తాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయో గప డతాయని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సోమవారం స్థానిక 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటు చేసిన 30 సీసీ టీవీ కెమెరాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసినందుకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదన్నారు. ఇక్కడ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని, వేదింపులు జరగకుండా,వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయో గప డతాయన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగి నప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తిం చడానికి చాలా ఉపయోగ పడితాయని పేర్కొన్నారు.



ఇవి మన కాలనీలకు, గ్రామాలకు, పట్టణాలకు సేఫ్టీ, సెక్యూరిటీగా ఉంటాయని తెలిపారు. షీ టీం పోలీస్ సిబ్బంది కూడా ఇక్కడ తనిఖీలు చేస్తూ ఆకతాయిలను అరికడు తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని కోరారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకో వాలన్నారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువు పై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమములో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ రవి, పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, యస్సై లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజ మాన్యాలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు

2016 ఆర్‌పీడబ్ల్యుడీ చట్టాని రద్దు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

వికలాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందెందుకు నిబంధనలను కఠినతరం చేస్తూ 2016 ఆర్‌పీడబ్ల్యుడీ చట్టంలోని సెక్షన్ 20కి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసయిదాను నోటిఫికేషన్ గెజిట్ ను రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) జిల్లా కార్యదర్శి వీరబోయిన వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ లో అదనప కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైనీ ఐఎఎస్ పూజా ఖేడ్కర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు నిబంధనలు కఠినంతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సరైంది కాదన్నారు. ఇప్పటి వరకున్న నిబంధనల ప్రకారం వైకల్య ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తూ దారులు నివాస రుజువు , ఫోటో మాత్రమే సమర్పించాలన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం 6నెలల లోపు దిగిన ఫోటో, ఆధార్ కార్డు తప్పని సరిగా సమర్పించాలన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి, ప్రాసెస్ చేయడానికి వైద్య అధికారులు



మాత్రమే సమర్థులుగా పరిగనించాలని ముసాయిదాలో సవరణలు ప్రతిపదించడం సరైంది కాదన్నారు. దరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి పట్టే సమయాన్ని 1నెల నుండి 3నెలలకు పెంచాలని ప్రతిపాధన చేయడం అంటే వికలాంగులను ఇబ్బందులకు గురి చేయడమే అవుతుందన్నారు.ప్రభుత్వం చేస్తున్న సవరణలు నకిలీ వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందకుండా ఆపలేవని, ప్రభుత్వం కొత్తగా పెడుతున్న నిబంధనలు నిజమైనా వికలాంగులు సర్టిఫికెట్ పొందడం కష్టమ వుతుందన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రం పొందడానికి మార్గదర్శకాలు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులకు జాతీయ వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు, నాయకులు చిన్నపంగ నరసయ్య, రమేష్, వెంకట్, నాగేశ్వరరావు, ఆర్.వి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 34 దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నేడు డ్రోన్‌ల వాడకం పై అవగాహన

నవతెలంగాణ-మునగాల

వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై మంగళవారం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బుంగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు.అందులో భాగంగానే ఉదయం పదిగంటలకు మునగాల రైతు వేదికలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఆసక్తి కలిన మండల రైతులంతా హాజరు కావాలని కోరారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి

సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా మూడో మహాసభల సందర్భంగా ఈ నెల 29వ తేదీన సూర్యాపేట గాంధీ పార్కులో జరుగు బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపు ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీల పోరాటాలు లేకుంటే పాలకవర్గాలు, భూస్వాముల కార్పొరేట్ల బడా పెట్టు బడిదారుల అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రజలను దోపిడీ చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ప్రజలపై భారాలను మోపుతూ అంబానీ ఆదాని లాంటి భవన జాతి సంస్థలకు వేలాది కోట్లు ప్రజాధనాన్ని కట బెడుతున్నారని విమర్శించారు.మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఉపసంహరించుకోవాలని మోడీ



అండతో ఆదాని డొల్ల కంపెనీల బాగోతం అవినీతి చరిత్ర మరొకసారి బయటపడిందని ఆ దానిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రైతుల రుణమాఫీ, రైతు భరోసా వెంటనే అమలు చేసి ఐకెపి కేంద్రాల్లో దాన్యాలన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలో సకాలంలో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, చిత్తలూరు సోమయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నేడు నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాలు, పట్టణ గ్రామీణ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు,కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నదని అందుకని ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50



శాతం అదనంగా జోడించి అమలు చేయాలన్నారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సద్దల నాగరాజు వీరస్వామి ఉన్నారు.

నూతనకల్ : కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా, జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ జాతీయ కమిటీ లు పిలుపులో భాగంగా ఈనెల 26న జిల్లా కేంద్రాలలో నిరసన ను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు సుంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ లో నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోట్స్ వల్ల గణిత వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, 8 గంటల పని దినం, ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారనీ విమర్శించారు,ఈ నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు గడ్డం పాపయ్య,కృష్ణారెడ్డి,దేవిరెడ్డి వెంకట్ రెడ్డి, బత్తుల ఎల్లయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పునర్‌నిర్మాణ పనులు షురూ

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రం నుండి సంగెం మీదిగా జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం వరకు 32 కోట్ల వ్యయంతో రెండు వరుసల తారు రోడ్డు, డాంబర్ పునర్నిర్మాణ పనులు సోమవారం షురూ అయ్యాయి.. సంగెం నుండి మండల కేంద్రం వరకు జెసిపి సహాయంతో రోడ్లకు అడ్డుగా ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడం ప్రారంభించారు. అటు సంగెం నుండి తిమ్మాపురం వరకు మరొక టీమ్ నిర్మాణ పనులు కొనసాగిస్తుంది. తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ఈ గ్రామాలకు ఇచ్చిన హామీలలో భాగంగా త్వరలో ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క గుంట కూడా పూడ్చలేదన్నారు. మాజీ శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన వరకే పరిమితమయ్యాడని పనులు ప్రారంభించాలి లేకపోవడంతో ప్రజలలో పూర్తి వ్యతిరేకత వచ్చిందని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

హామీని అమలు చేసిన ఘనత మందుల సామెల్‌దే



తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు

తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్డు పునర్నిర్మానం చేపట్టే బాధ్యత నాది అని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ప్రజలు విశ్వసించి చిల్పకుంట్ల, వెంకెపెళ్లి ,సంగెం గ్రామాల్లో అత్యధిక మెజార్టీ ఓట్లు వేయడంతో ఇచ్చిన హామీలు పది నెలలలోపే అమలుచేసి వారికి రోడ్డు పునర్నిర్మానం చేప డుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ నియోజకవర్గాన్ని సమగ్రాభివృద్ధి చేస్తాడు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఉంటుంది అని సన్నిధానంలో అన్నదానం నిర్వహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు అన్నారు. సోమవారం పట్టణంలోని సన్నిధానంలో అన్నదానం రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలమందు అయ్యప్ప స్వాములకు శివ స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదానానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ సెక్రెటరీ రాహుల్ విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.సుమారు 600 మంది అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేశామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

నవతెలంగాణ-నాగారం

సూర్యాపేట నుండి నాగారం మీదగా జనగాం వెళ్లే ప్రధాన రహదారిపై ఎస్సై ఐలయ్య వాహనాలను తనిఖీ చేశారు సోమవారం నాగారం మండలకేంద్రం నుండి వెళ్లే వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు.వాహనాలకు కావాల్సినపత్రాలన్ని ఉండాలని సూచించారు లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వీరు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజేఎఫ్ జిల్లా అధికార ప్రతినిధిగా దేవపంగు బాబు మాదిగ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దేవపంగు బాబును మాదిగ జర్నలిస్టుల ఫోరం అధికార ప్రతినిధిగా దేవపంగ బాబును నియమిస్తూ సోమవారం జిల్లా అధ్యక్షులు మొగులూరి వెంకయ్యమాదిగ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు గాదెరమేష్‌మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

మెడికల్ షాప్ ప్రారంభించిన సీఐ

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) వారి ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన మెడికల్ షాప్ ను సోమవారం తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన మందులు సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వినియోగదారులను చిరునవ్వుతో పలకరిస్తూ, వారి అభిమానాన్ని చూరగొనాలని సూచించారు.ఈ సందర్భంగా షాపు యజమాని కడెం సైదులు రమణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్, ఏపీఎం రాంబాబు,సీసీ గడ్డం గిరి,మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆర్ఎంపీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టీఎస్ జేఏ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని యూని యన్లను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ నిర్వహించిన మొదటి మహాసభలో ఆయన మాట్లాడారు. అన్ని జిల్లాల్లో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలన్నారు. వర్కింగ్‌లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్లు హెల్త్ కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలాలు లేదా పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఇంకా జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు



ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలని యాదగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు చిలు కల చిరంజీవి, రామకృష్ణారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సైదయ్య అదేవిధంగా జిల్లాల నియోజకవర్గాల మండలాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ డిమాండ్ చేశారు.సోమవారం మండలపరిధిలోని తాళ్ల మల్కా పురం గ్రామంలో ఆపార్టీ మండల జనరల్ బాడీ సమా వేశం మచ్చ గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈనెల 29 జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఈ మ హాసభలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక సమస్యలపై మహాసభ నిర్దేశం చేస్తుందన్నారు. ఒకపక్క యాసంగి సీజన్ ముందుకు వచ్చిన తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలు పెంచి రైతులు నట్టేట్టా ముంచుతుందన్నారు.వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని వర్షాకాల పంటలోనే



రైతులు మూడు నాలుగు సార్లు వారికి పిచికారీ చేసి అతి వర్షాలు రావటం మూలాన పెట్టుబడులు ఎక్కువ పెట్టి బాగా నష్టపోయారన్నారు.పెస్టిసైడ్ మందులను కూడా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సప్లై చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏమోగాని వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి వట్టికూటి అంజయ్య, దన్నయ్య, కిష్టయ్య, రాతికింది గిరిప్రసాద్, వినోద్, మురళిబాబు, అంజయ్య, గురువయ్య, చం ద్రయ్య, మామిడి లక్ష్మీనారాయణ, పి వెంకన్న పాల్గొన్నారు.

వాగ్దానాలు అటుంచి విజయోత్సవాలా?

నవతెలంగాణ-మునగాల

ప్రజలకిచ్చిన వాగ్దానాలు అటుంచి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిం చాల నుకోవడం విడ్డూరంగా వుందని రైతు సంఘం మండల అద్యక్షులు చందా చంద్రయ్య విమ ర్శించారు. సోమవారం ఆయన విలేకర్లతో మా ట్లాడారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏం ఒరగబెట్టిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నింటిని ఆ పార్టీ తుంగలో తొక్కిందన్నారు. పూర్తిస్థాయిలో రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీ కాలేదని చెప్పారు. రైతులకు కౌలు రైతులకు రైతుభరోసా రావడం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు అందడం



లేదన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు రూ.2500 చేయూత కింద 4000 వేల పింఛను ఏమైందని ప్రశ్నించారు. గ్రామాల్లో ఇంకా అనేక కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ అందటం లేదని గుర్తుచేశారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డిసెంబర్ 1నుంచి 9 వరకు గ్రామ గ్రామాన ప్రజాపాలన విజయోత్సవ పం డుగలను జరుపుకునేందుకు సమాయత్తం కావడం శోచ నీయమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) గణ పవరం గ్రామ శాఖ కార్యదర్శి వేల్పుల అంజయ్య, నాయకులు గొల్లపూడి కనకయ్య, దాసరి ఎల్లయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం దారులకు నష్టపరిహారం చెల్లించాలి

- జీఎంపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జే వినయ్ యాదవ్

నవతెలంగాణ-అర్వపల్లి

కుక్కల దాడిలో గొర్రెల గాయాలైన రైతు కుటుంబాలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి వాజ్జే వినయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేట గ్రామంలో కుక్కలు దాడి చేసి గొర్రెలు గాయపరచాయన్నారు. వైద్యం చేపిద్దామని చూసినా కూడా మండల వెటర్నరీ డాక్టర్లు స్పందించడం లేదన్నారు. మొబైల్ వెటర్నరీ వాహనానికి ఫోన్ చేసినా కూడా స్పందన లేదన్నారు. తక్షణమే వైద్యం చే యకపోతే గొర్రెలు బతికే పరిస్థితిలో లేవు అని అక్కడ గ్రామస్తులు గొర్రెల మేకల పెంపకం దారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీధి కుక్కల నిర్మూలన చేయాలని డిమాండ్ చేశారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-పాలకీడు

పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామంలో ఇరువురు లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మీ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ధీరావత్ శారద, మాలోత్‌బుల్లిలకు ఒక్కొక్కరికి రూ 1,0016.00 విలువ గల చెక్కులు మంజూరు కాగా తహసీల్దార్ కమలాకర్, కాంగ్రెస్ జిల్లానాయకులు మాజీ సర్పంచ్ మాలోతు మోతిలాల్‌నాయక్‌పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ,కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేష్, శ్రీను, కిషన్, వినోద్, అశోక్, నాగేశ్వరావు, సురేష్, శివాజీ పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండల జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సోమవారం కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు.తరగతి గదిని సందర్శించారు. స్వయంగా విద్యార్థులకు గణిత, ఇంగ్లీష్ పాఠాలు బోధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. తరగతుల వారీగా హాజరు శాతం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టుల వారీగా మెరుగైన విద్యా బోధన అందజేయాలన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని అన్నారు.



రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్ వెన్నెలకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మెన్‌గా రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో, హైదరాబాద్ జూబ్లీహిల్స్ చిత్రమై హార్ట్ గ్యాలరీలో పదవి బాధ్యతలు చేపట్టిన గుమ్మడి వెన్నెలను సోమవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన, కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం సిద్ధులు శాలువాతో సన్మానించారు. మెమోంటో అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కార్యదర్శి పై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఇంటి స్థలాన్ని ఇతరుల పేరు మీద మార్పిడి చేసిన పంచాయతీ కార్యదర్శిపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం మండలంలోని జనగాంగ్రామానికి చెందిన గజవెల్లి చంద్రయ్య కలెక్టర్ ఫిర్యాదు చేశారు.మండలంలోని జనగాం గ్రామంలో ఇంటి నెం.3-93 గల ఇంటిని అన్నదమ్ములమ్మ కలిసి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఇంట్లోనే 35 ఏండ్లుగా నివాసం ఉంటున్నానని పేర్కొన్నారు. మా అన్నదమ్ముల మధ్య వచ్చిన గొడవలను ఆసరాగా చేసుకుని అసెస్మెంట్ నెంబర్ 334 మార్చకుండానే పంచాయతీ కార్యదర్శి ఆన్‌లైన్‌లో మరొకరి పేరున మార్పిడి చేశారన్నారు.అందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్తీకమాసం పూజలు

నవతెలంగాణ-భువనగిరి

కార్తీకమాసంపూజలుచివరి సోమవారం సందర్భంగా శ్రీ పచ్చలకట్ట ఛండీ సోమేశ్వరాలయంలో స్వామివారికి ఆలయ ప్రధానపూజారి కప్పగంతుల నాగరాజుశర్మ, ఆలయ కమిటీచైర్మెన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఉదయం 4 గంటలకు మహన్యాస రుద్రాభిషేకం, గణపతి హెూమం, అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దాతలు తర్వాయి నర్సింగరావు, సంధ్యారాణి, బింగి రాముగౌడ్,. మంజుల, విజయలక్ష్మి బింగి రఘు విజయలక్ష్మి, గాయత్రి, కిరణ్, పవన్ సహకారంతో అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్య స్వాతి నాగరాజు, సోమ రవీందర్‌రెడ్డి, నరాల జంగయ్య, కౌన్సిలర్లు ఈరపాకనరసింహ, కోళ్ల గంగాధర్ దుర్గాభవాని, పట్టణ ప్రముఖులు డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న, దర్గాయి దేవేందర్, ఆలయ పూజారులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ పుట్టపాక భీష్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో, అకాల మరణాలతో మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పట్టణ నాయకులు కొండూరు భాస్కర్ గౌడ్.మైసోళ్ళ రమేష్,ఎగ్గే నవీన్, గొలుసుల కనకమ్మ బాధిత కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గరిసే రవి మైసోళ్ళ లక్ష్మినర్సింహా, యాదగిరి, కాసుల వెంకన్న,గొలుసుల నర్సింహా, మైసోళ్ళ ప్రవీణ్, బత్తిని సైదులు,నగేష్,గంజి ఉపేందర్, అదిమూలం సోమేశ్, ఎదురుగట్ల బాలనర్సింహా,పర్వతం లింగస్వామి పాల్గొన్నారు.

నర్సమ్మ కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలో 12వ వార్డులో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన పొన్నం నర్సమ్మ కుటుంబానికి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.మృతురాలి కుటుంబసభ్యులకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులుపుట్ట మల్లేష్‌గౌడ్,ఎండి గోరేమియ,ఆలేటి బాలకిషన్, జల్లి నరసింహులు,చీమ్మ శివమల్లు,పత్తి వెంకటేష్,ఆలేటి అజయ్,దయ్యాల సంపత్,ఎండి మహమూద్, ఎండి జమాల్, టింకు,వెంకటేష్, ఈశ్వర్,బాలరాజు, ప్రశాంత్, రహిమాన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఈనెల 29వ తేదీన జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి కోరారు.సోమవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తొలి సీఎం కేసీఆర్ 2009 నవంబర్ 29న రాష్ట్ర సాధనకు దీక్షను చేశారన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం దేశానికే ఒక రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఒకప్పుడు ఉన్న పరిస్థితులు ఇప్పుడు కాంగ్రెస్‌అధికారం రాగానే నిర్బంధాలు మొదలయాయన్నారు. కాంగ్రెస్ చేపట్టిన ప్రజావ్యతిరేక కార్యక్రమం నిరసిస్తూ 29న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దీవస్‌ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, కౌన్సిలర్ ఆవుల మమతాసాయి, నాయకులు ఆరె శ్రీధర్, ముక్కెర్ల సతీష్, పేరబోయిన సత్యనారాయణ, గడ్డంచంద్రం, బాలరాజ్‌గౌడ్, అంకం నర్సింహ, దండబోయిన వీరేశం, బండి వాసు, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దివిస్ యజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని హెచ్‌ఎం ఎం.రమాదేవి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మండలం మసీదుగూడెం, తూర్పు గూడెం,మందోల్లగూడెం గ్రామాలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు డాక్టర్ జయంత్‌కుమార్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్‌లు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బి.సంధ్య దివిస్ అధికారులు సాయికృష్ణ,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు యువ నాయకుడు కల్వకుంట్ల తారకరామారావు సోమవారం మహబూబాద్ మహాధర్నాకు బయల్దేరుతున్న మార్గమధ్యలో పోచంపల్లి-కొత్తగూడెం వద్ద సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించారు.బొకే అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, .మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కోటపుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ఎంపీపీ పాక వెంకటేష్‌యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బతక లింగంస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిలి సుధాకర్‌రెడ్డి, నోములమాధవరెడ్డి,సామలమల్లారెడ్డి, దేవరాయ కుమార్, గునిగంటి మల్లేష్‌గౌడ్,తదితరుల నాయకులు పాల్గొన్నారు.



ప్రకృతి నుండి లభించే ఆహారపు వస్తువులు తీసుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రకృతి నుండి లభించే ఆహారపు వస్తువులను తగుపాళ్లల్లో తీసుకున్నప్పుడే మనిషి ఆరోగ్యానికి భద్రత ఉంటుందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం నతీశ్ తెలిపారు.సోమవారం పట్టణకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హెర్బలైఫ్ న్యూ ట్రిషియన్ కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనం తీసుకునే మంచి ఆహారం మీదే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులకు షుగర్ పరీక్షతోపాటు బరువు, ఫ్యాట్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి, కో ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపాల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఏఓ గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిరంతరం విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేశా

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఐదున్నరేండ్ల నుండి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉండి నిరంతరం విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేశానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలి సమావేశాల్లో అన్ని రోజులు హాజరై గత ప్రభుత్వ కాలంలో ప్రతి సమస్యపై మాట్లాడినట్టు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ నుండి హైద్రాబాద్ వరకు పాదయాత్ర చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల కోసం తాను ఎంతో కృషిచేశానని తెలిపారు.గురుకులం, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, శాస్త్రీయమైన టైమ్‌టేబుల్‌ను ప్రకటించాలని, కేజీబీవీ వారికి కనీస వేతనం(ఎంటీఎస్) ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులకు ఉచిత ఆరోగ్య కార్డులు మంజూరుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్చి 2025లో జరుగబోయే ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు బొమ్మగాని ముత్యాలు, పజ్జూరి వెంకట్‌రెడ్డి, భరత్, జగన్, రామకృష్ణారెడ్డి, బిక్షంరెడ్డి, టేకుల మల్లారెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు దోనూరి బుచ్చిరెడ్డి, సైదారెడ్డి, కృపాకర్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.



భూములు కోల్పోతున్న రైతులకు భూమి ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలో10 గ్రామాల్లోని 229 ఎకరాల సాగు భూమిలో నిర్మాణం చేస్తున్న గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా ఓపెన్ మార్కెట్‌లో ఉన్న ధరను ప్రభుత్వం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పోచంపల్లి పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక వందల సంవత్సరాల నుండి భూమిని నమ్ముకుని జీవిస్తున్న పోచంపల్లి పరిధిలోని వివిధ గ్రామాల రైతులు రోడ్డు పేరుతో వ్యవసాయ పంట పొలాలను ప్రభుత్వం గుంజుకోవడం చాలా దారుణమన్నారు.అనేకమంది రైతులు వ్యవసాయం చేసి తమ కుటుంబాలను పోషించుకుంటూ తమ పిల్లలను చదివిస్తున్నారని, అలాంటి వ్యవసాయ భూములు రోడ్డులో పోతే వారు ఏం చేసుకొని బతకాలన్నారు.తమ కుటుంబాలను ఎట్లా పోషించుకోవాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బహిరంగ మార్కెట్లో ఒక ఎకరం భూమి కోటి నుంచి రూ.3కోట్ల వరకు ధర పలుకుతుందని ప్రభుత్వం మాత్రం ప్రాంతంలో ఎకరాకు 7.5 లక్షలు మాత్రమే ప్రభుత్వ రేటు ఉందని చెప్పడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. ప్రభుత్వం ఒక దిక్కు భూదాన్ పోచంపల్లి మండలం గ్రీన్ బెల్ట్ అని వ్యవసాయానికి ముఖ్యమైన ప్రాంతమని చెబుతూ మరోవైపు భూములను రోడ్ల పేరుతో కాలువల పేరుతో ప్రాజెక్టుల పేరుతో రైతుల నుండి బలవంతంగా తీసుకోవడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతాంగానికి భూమికి బదులు భూమన్న లేదంటే బహిరంగ మార్కెట్‌లో ఎకరానికి ఏ రేట్ అయితే ఉంటుందో ఆ రేటును చెల్లించాలని లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకుండా భూమికి బదులు భూమి వచ్చేవరకు సరైన నష్టపరిహారం చెల్లించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం భూములు కోల్పోతున్న పిల్లాయిపల్లి రైతులతో కలిసి మండల డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య నోముల కృష్ణారెడ్డి, బోయపల్లి పుష్పలత రైతులు, నాయకులు మల్లారెడ్డి ,వీరారెడ్డి, అందేలా హరీష్, కిష్టయ్య, నరేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,యాదయ్య,ప్రసన్న, నర్సింహ, పర్వతాలు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎస్ఎఫ్ఐ వలిగొండ మండలకమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని లోతుకుంట పట్టణంలో ఉన్న ఆదర్శ పాఠశాల బాలికల సంక్షేమ వసతిగృహాన్ని సందర్శించి మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ హాస్టల్ బాధ్యులుగా ఉన్న ఎస్ఓ పర్యవేక్షణ లోపంగా వ్యవహరించడం వలన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. విద్యార్థినులు చల్లనివాటర్‌తో ఉదయాన్నే స్నానాలు చేయడం వలన జలుబు, జ్వరాలు వ్యాపించినా పట్టించుకునే వారే లేరన్నారు.మరొకవైపు హాస్టల్‌లో బాత్రూంలకు డోర్లు సరిగా లేవన్నారు.గ్రైండర్ పనిచేయక టిఫిన్లు పెట్టే పరిస్థితి లేదన్నారు. వెంటనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఓపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, హాస్టల్‌లో ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టును భర్తీ చేయాలని, స్థానిక కలెక్టర్ హాస్టల్‌ను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బుగ్గ ఉదయ్‌కుమార్, మైసోల్లనరేందర్, సాయి, వినయ్, వరుణ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-రామన్నపేట

జిల్లా పరిషత్ ఖానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట మండలంలోని నిర్నెముల గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడలను ప్రదర్శించి, ఎదకురాని పశువులకు పరీక్షించి చికిత్స చేశారు. మరికొన్ని పశువులకు చూడి పరీక్షలు చేసి పశువులలో వివిధ రకాల గర్భకోశ సంబంధిత వ్యాధులను గుర్తించి చికిత్స చేశారు. అనంతరం 31 దూడలకు నట్టల నివారణా మందులను తాపించడంతో పాటు అనారోగ్యంతో ఉన్న పశువులను పరీక్షించి, సరియైన చికిత్సను చేశారు. 56 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన అనంతరం పశు వైద్యులు మాట్లాడుతూ ఎన్ని శతాబ్దాలు గడిచిన పశుసంపద చాలా ముఖ్యమైనదన్నారు.పశుసంపద పెంపుదలలో భాగంగా కృత్రిమ గర్భధారణ ప్రాముఖ్యతను రైతులకు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయసంచాలకులు డాక్టర్. ఇందిరా, ప్రాథమిక పశు వైద్యకేంద్రం వైద్యులు డాక్టర్. జ్యోత్స్న, డాక్టర్.వెంకటేష్, డీఎల్‌డీఏ పర్యవేక్షకులు మహేష్, సహాయకులు భానుచందర్, మౌనిక, గోపాలమిత్రలు సురేష్, మల్లేష్, నర్సింహ, ముత్తయ్య, రైతులు కదారినాగరాజు, ఆవులయాదయ్య, చల్లసత్యసాయి,ఆవులసైదులు తదితరులుపాల్గొన్నారు.



చిన్నారులు సామాజిక బాధ్యత, సాహిత్య దృక్పథాన్ని అలవర్చుకోవాలి

- ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి
- మునిపంపులలో చిల్డ్రన్స్ ఫెస్టివల్

నవతెలంగాణ-రామన్నపేట

చిన్నారులు సామాజిక బాధ్యతను, సాహిత్య దృక్పథాన్ని చిన్నతనం నుండే అలవర్చుకొని, భవిష్యత్‌లో సన్మార్గంలో నడపాలని అఖిల భారత లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి సూచించారు.రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలోని భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ నెల 14 నుండి 24 వరకు నిర్వహించిన చిల్డ్రన్స్ ఫెస్ట్ (పిల్లల పండుగ) సాహితీ సాంస్కృతిక పోటీల్లో భాగంగా తిరుపతి హద్దులకు చిన్నారి గంటపాక శ్రేష్ఠ అధ్యక్షతన బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సాహితీ- సాంస్కృతిక పోటీల్లో ప్రతిభను వెలికి తీసేందుకు, సామాజిక బాధ్యతను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశభక్తియుత భావాలతో బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక (ఆటపాట) కార్యక్రమాలు గ్రామస్తులను విశేషంగా ఆకర్షించాయి. పిల్లల పండుగ సందర్భంగా శాస్త్రీయ నృత్యం, పాటలు, కవిత్వాలు, వేమనపద్యాలు, కథలు, చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం తదితర పోటీల్లో 110 మంది చిన్నారులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. ఉపాధ్యాయులు వెలిమినేటి మల్లేశం, మేడి మధుబాబు, గంటెపాక ముత్యాలు, తొలుపునూరి చంద్రశేఖర్ పాల్గొని బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రం నిర్వాహకులు బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివకుమార్, నోములరమేష్, తొలుపునూరి శ్రీనివాస్, జంపాలఅండాలు, తాళ్లపల్లి జితేందర్, కుక్కడపు స్వామి, పులిపలుపుల నాగార్జున, పోగులు ఉపేందర్, తుర్కపల్లి నరేష్, ఎడ్ల ధనమ్మ, జోగుల ధనలక్ష్మి, బొడ్డుపల్లి సంధ్య ఎండి రిజ్వాన, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





జీఓ 1016,559లను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

గొర్రెల కాపరులు పోరాడి సాధించుకున్న 1016,559 జీవోలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలో వారు విలేకర్లతో మాట్లాడారు. 1996 జూలై 9న విడుదల చేసిన 559 జీవో ప్రకారం ప్రభుత్వ బంచరాయి,పోరంబోకు,శిఖం భూములు,గుట్టల వెంట గొర్రెలు,మేకలను మేపుకోవడానికి అవకాశం ఉందన్నారు.ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయక పోవడం వల్ల రామన్నపేట,వలిగొండ, పోచంపల్లి, భువనగిరి, యాదగిరి గుట్ట, చౌటుప్పల్,నారాయణపురం మండలాల్లో ఉన్నటువంటి గుట్టలను మైనింగ్ అధికారుల సహకారంతో స్థానిక సంస్థలు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లీజుకు ఇస్తున్నారని విమర్శించారు. గుట్టలు బోళ్లను లీజుకి ఇవ్వడం వల్ల జీవాలకు మేత కొరత ఏర్పడుతుందని, ఫ్యాక్టరీలు, కంకర మిల్లులు వెదజల్లే దుమ్ము, ధూళి, గడ్డి మొక్కలపై పడి వాటిని గొర్రెలు మేకలు, పశువులు మేయడం వల్ల జీవాలు శ్వాస,గర్భ కోశ వ్యాధులతో మరణిస్తున్నాయన్నారు.తద్వారా గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.1997 ఆగష్టు1న విడుదల అయిన 1016 జీవో ప్రకారం చెరువులు,కుంటలలో ఉన్న తుమ్మ మండ మేపుకొనుటకు జిల్లా కలెక్టర్లు జీవోలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ, అధ్యక్షులు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘనస్వాగతం

నవతెలంగాణ-చౌటుప్పల్

మహబూబాబాద్‌లో సోమవారం నిర్వహిస్తున్న రైతు, గిరిజన మహాధర్నాకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చౌటుప్పల్‌లో కాసేపు ఆగారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. శాలువాలతో కేటీఆర్‌ను సన్మానించారు. ట్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న నిర్వాసితులు ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని, భూమికి బదులు భూమి ఇవ్వాలని, నిర్వాసితులను ఆదుకోవాలని కోరుతూ కేటీఆర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గిరికటి నిరంజన్‌గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, తాడూరి పరమేశ్, తొర్పునూరి నర్సింహగౌడ్, ఉడుగు మల్లేశ్‌గౌడ్, బాతరాజు యాదయ్య, భూ నిర్వాసితులు సందగల్ల మల్లేశ్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.



లోటస్ టెంపుల్ 11వ వార్షికోత్సవ వేడుకలు

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణం సోమవారం లోటస్ టెంపుల్ లో 11వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని శివాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని, దేవతామూర్తులను దర్శించుకొని, అమ్మవారి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డమీది మాధవులు, దుంబాల వెంకటరెడ్డి, ఇంజ నరేష్, తదితరులు పాల్గొన్నారు.





ఎట్టయ్య ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రాచకొండ ఎట్టయ్య ఆశయాలను కొనసాగించాలని పార్టీ సీనియర్ నాయకులు ఉడుత గాలయ్య కోరారు.ఆదివారం రాత్రి మండలంలోని కొత్తగూడెం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాచకొండ ఎట్టయ్య 11వ వర్థంతినిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఎట్టయ్య ఎర్రజెండా సారథ్యంలో అనేక ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించారన్నారు. మూడు పర్యాయాలు శాఖ కార్యదర్శిగా పార్టీకి సేవలు అందించారన్నారు.రెండు పర్యాయాలు వార్డు సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు.పదవులపై ఆశలేని నిస్వార్థ కమ్యూనిస్టు అన్నారు.ఆయన బతికున్నంత వరకు ఎర్రజెండా ఔన్నత్యాన్ని కాపాడిన వ్యక్తిగా అభివర్ణించారు.గ్రామ సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించిన ఎట్టయ్య ఆశయాలను పార్టీ ముందుకు తీసుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కృష్ణయ్య,శాఖ కార్యదర్శి గాలయ్య, లక్ష్మారెడ్డి,కొమ్ము మల్లేశం,దాసరి గాలయ్య గానం సత్తయ్యరోముల గాలయ,చింటూ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్స్‌లో అవస్థలు పడుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమవసతి గృహాల విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం, ఎస్సీ పాఠశాల బాలుర వసతిగృహం, ఎస్టీ పాఠశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి మాట్లాడారు. వసతిగృహాల్లో అడుగడుగునా విద్యార్థులను అసౌకర్యాలు వెంటాడుతూ నరక కుపాన్ని తలపిస్తున్నాయన్నారు.సంక్షేమ వసతి గృహాల నిర్వహణ గాడి తప్పుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని విమర్శించారు.ఏ హాస్టల్‌కు వెళ్లినా అరకొర సౌకర్యాలతో విద్యార్థులు కాలమెళ్లదీస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయకార్యదర్శి మారుపాకలోకేష్, జిల్లా సమితి సభ్యులు రాంపాకచందు, మహేష్ పాల్గొన్నారు.

అసభ్యకర పోస్టులను పెట్టిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎన్‌డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులను పెట్టిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్రె వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైని కలిసి ఫిర్యాదు చేశారు. స్థానికంగా సోషల్ మీడియా గ్రూప్‌లో మహిళా నాయకురాలైన గొంగిడి సునీత ఫోటోను చిత్రీకరిస్తూ మనోభావాలు దెబ్బ తినే విధంగా స్థానిక వ్యక్తి పోస్ట్ చేశారన్నారు.ఈ పోస్టులో మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నా యన్నారు.వెంటనే పోస్టులు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఫిర్యాదుచేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు పాపట్ల నరహరి, ఆవులసాయి,ఆరె శ్రీధర్ , పేరబోయిన సత్యనారాయణ, ముక్కర్ల సతీష్‌యాదవ్,దండేబోయినవీరేష్,బండి వాసు, గాదెపాక క్రాంతి పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గణపతి, మహాశివుడి, కుమారస్వామి, అయ్యప్పస్వామి చిత్రపటాలను ఆవిష్కరించారు.అయ్యప్పస్వామి నిత్యాన్నదాన సేవకు హాజరయ్యారు. అయ్యప్ప స్వామిసన్నిధానం నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, ఇతర దాతలకు అయ్యప్పస్వాములు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్పస్వాములు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ సభ్యులు, మహిళా భక్తుల పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవి అమ్మవారికి సారే సమర్పణ

నవతెలంగాణ-నకిరేకల్



పట్టణంలోని ముత్యాలమ్మ దేవి దేవాలయంలో సహస్ర దుర్గ మన అమ్మ మనసారే మనసారా కార్యక్రమంలో భాగంగా సోమవారం అమ్మవారికి రావిరాల కవిత అశోక్ ఆధ్వర్యంలో సారే సమర్పించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ గంగాధర యోగానందం మాట్లాడుతూ ప్రతి ఆదివారం, గురువారం ముత్యాలమ్మ తల్లి దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ దేవాలయ చైర్మెన్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, కమిటీ అధ్యక్షురాలు రావిరాల కవిత, ప్రధాన కార్యదర్శి చెల్లరమ, కోశాధికారి మూడు దుడ్డ వెంకటలక్ష్మి, గర్రే ఝాన్సీ, పందాల వసంత తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడం హర్షణీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పేద ప్రజలకు మెడికల్ క్యాంపులు ఏర్పాటుతో ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడం హర్షణీయమని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో సోమవారం బస్ స్టాండ్ కి ఎదురుగా శ్రీ విజయ హాస్పిటల్ సౌజన్యంతో ఓ టీవీ ఛానల్ ఆద్వర్యంలో నిరుపేద ప్రజలకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెడికల్ క్యాంపును ప్రారంభించారు. క్యాంప్‌లో డాక్టర్.సూర్య తేజ,డాక్టర్ బాలా ప్రశాంత్, డాక్టర్ శ్రీనిజ 97 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, హాస్పటల్ ఎండి బొమ్మకంటి శివ 124 మంది పేషెంట్లకు ఉచిత వైద్య సేవలతో పాటు, మందులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ విజయ హాస్పిటల్ వైద్యులచే లాభా పేక్ష లేకుండా పట్టణ,మండలంలోని పలు గ్రామాల పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ సిబ్బంది, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే డేటాఎంట్రీ చాలా కీలకం

నవతెలంగాణ-భువనగిరి

ఆన్‌లైన్‌లో లో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైనదని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని రాష్ట్ర పరిశీలకులు రవిచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు.అంతకుముందు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతరావును రాష్ట్ర కుటుంబ సర్వే పరిశీలకులు రవిచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ గురించి సవివరంగా వివరించారు. భువనగిరిలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, సిద్ధార్థ ఐ టి ఐ, భువనగిరి మున్సిపల్ కార్యాలయం, బీబీనగర్‌లో బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్‌లో చేస్తున్న



సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ తీరును పరిశీలించారు.అబ్జర్వర్

మాట్లాడుతూ డేటా ఎంట్రీ వేగవంతంగా పక్కాగా సాగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.సర్వే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సకాలంలో పూర్తి చేసి విజయవంతం చేయాలన్నారు.హౌస్‌లిస్టింగ్ ప్రకారం ప్రతి కుటుంబం నుండి సేకరించిన వివరాలను తప్పులు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో ఎంట్రీ నమోదు చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎన్యుమరేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న రైతులు



నవతెలంగాణ-కోదాదరూరల్

ప్రభుత్వ భూమిలో ప్రొక్లయిన్ల సహాయంతో టిప్పర్ల ద్వారా వెంచర్లకు మట్టిని అమ్ముకోవడంతో ఆగ్రహించిన రైతులు టిప్పర్లను సోమవారం అడ్డుకున్నారు.మండలపరిధిలోని కాపుగల్లు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 292లో ఉన్న ప్రభుత్వ భూమిని నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను రెడ్లకుంట రైతులు అడ్డుకున్నారు. రైతులు మాట్లాడుతూ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 292 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూమి పది నుంచి 20 అడుగుల లోతు తోముకుంటూ ప్రొక్లైనర్ సహాయంతో వెంచర్లకు వేల రూపాయలకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు అడ్డుకున్నారు. రైతులు అడ్డుకోవడంతో మట్టి దందా చేసే వాళ్ళు,అక్కడ ఉన్న టిప్పర్లతో పరారయ్యారు. ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను తొవ్వుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఆర్ ఐ రాజేష్, తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సదరు గ్రామస్తులు రైతులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన్నాస్థలానికి చేరుకున్న ప్రొక్లైన్లను పరిశీలించారు. పోలీసులు డ్రైవర్ల కోసం ఆరా తీశారు. రైతులు మాట్లాడుతూ రెడ్లకుంట గ్రామం నుండి పొలాల మీదుగా బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఇంతలో దీనిని ఆక్రమించుకోవాలని కొందరు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ఎప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా,ఉపాధి,కులగణన, సమగ్ర సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీని తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు.



డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు.డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలన్నారు.సర్వే డేటా ఎంట్రీలో పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశానిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.భువనగిరి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్‌రూమ్‌లో చాలా జాగ్రతగా బాక్స్‌లో భద్రపరిచిన వాటిని పరిశీలించారు.భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్‌ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల



మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు తెలిపారు.సోమవారం ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడారు.ఈ వానాకాలం సీజన్‌లో రైతుల ధాన్యం విక్రయా ల కోసం మండలంలో 8 కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు రెండు సెంటర్ల ద్వారా 91మంది రైతుల నుంచి 4253.63 క్వింటాల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు.బరాఖత్‌గూడెం పీఏసీఎస్ కోనుగోలు కేంద్రం నుండి 3972.80 క్వింటాళ్లు, మునగాల ఐకేపీ సెంటర్ ద్వారా 280 క్వింటాళ్లను కాంటా వేశామన్నారు.మొత్తం17 లోడ్‌ల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని చెప్పారు.45మంది రైతు లకు 48లక్షలా55వేలా296 రూపాయలను ధాన్యం డబ్బును రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

మండలంలో సమగ్రసర్వే 98 శాతం పూర్తి

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వే ఆలేరు మండలం లోని గ్రామాల, ఆవాస గ్రామాలలో దాదాపు 98 శాతం పూర్తి అయినట్లు, మండల అభివృద్ధి అధికారి సత్య ఆంజనేయ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, అన్యుమారేటర్లు, బాధ్యులైన వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించామని తెలిపారు. మండలం లోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100% నమోదు కొరకు అందరు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఇందులో భాగంగా మిగిలిన కుటుంబాలు ,ఎవరైనా మీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా సుపరిండెంట్, మండల ప్రజా పరిషత్‌కు ఫోన్ ద్వారా 7331146010 లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాలని కోరారు.

చదరంగంలో రాణించిన చిన్నారి సింధూ

నవతెలంగాణ-కోదాదరూరల్



చదరంగం పోటీలో పట్టణపరిధిలోని తేజ విద్యాలయ విద్యార్థిని సింధు శరణ్య రాణించి సత్తా చాటిందని ప్రిన్సిపాల్ రమా సోమిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేటలో చదరంగం పోటీలు తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపంలో సోమవారం నిర్వహించారు.పట్టణపరిధిలోని కొమరబండ గ్రామపరిధిలో ఉన్న తేజ విద్యాలయంలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థి సింధూ శరణ్య యు-11 విభాగంలో ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించిందన్నారు.విజేతగా నిలిచిన సింధూ శరణ్య మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంది.చిన్నారి సింధును ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.

ఉద్యోగ విరమణ వయస్సుకు కానీ.. వృత్తికి కాదు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ఉద్యోగ విరమణ వయసుకు కానీ వృత్తికి కాదని మున్సిపల్ ఛాంబర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని జన్మించిన మాన్య శ్రీ అందోజు నాగభూషణం చారి (గణితం)ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు సోమవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగభూషణం మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో గణితశాస్త్రం బోధిస్తూ అనేక మందిని ఉన్నత స్థాయిలో నిలిచేలా తీర్చిదిద్దినా మహానుభావుడన్నారు.ఆయన ఉద్యోగ విరమణ కార్యక్రమం సొంత గ్రామమైన జనగామలో ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బొబ్బిల్ల మురళీ,గురుస్వామి ,రిటైర్మెంట్ ఉపాధ్యాయులు కానుగుల వెంకటయ్య,మోటే సత్తయ్య డాక్టర్ చినుకని శివప్రసాద్ పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ



వనవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి మచ్చగిరి తండ్రి, నేర్లకంటి సత్తయ్య, ఇటీవల మృతి చెందడంతో సోమవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సత్తయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి వెంట నేపూరి ధర్మేందర్‌రెడ్డి, మండలఅధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మార్కెట్ మాజీ చైర్మెన్ చిప్పల పెల్లి మహేందర్‌నాథ్, ఎంపీటీసీ బశిపాక లక్ష్మీ మారయ్య, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండసోమల్లు, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, దాసరి తిరుమలేష్, గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, మారేపెల్లి చంద్రయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నె బోయిన మచ్చగిరి, కొంపెల్లిఅంజయ్య, బద్దం సంజీవరెడ్డి, మెరుగుయాదగిరి, బుశిపాక గణేష్, గనగాని నరసింహ, నెర్లకంటి శ్రీనివాస్, బుశిపాక నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడెం పాఠశాలలో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. మాక్ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీలోని శాసన సభ్యులు, మంత్రులుగా విద్యార్థులు తమతమ పాత్రలతో అసెంబ్లీ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. అధికారపార్టీకి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు వేసిన ప్రశ్నలకు అధికార పార్టీ మంత్రులు చాకచక్యంగా సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాత్రను పదో తరగతి విద్యార్థి చరణ్ ఎంతో చక్కగా నిర్వర్తించారు. స్పీకర్ పాత్రలో లక్ష్మీభవానీ చక్కగా సమావేశాలు నడిపించారు. సోషల్ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు కేఆర్.మాధవరెడ్డి, బండి అనిల్‌కుమార్‌రెడ్డి, అరుణ, పురుషోత్తమచారి, రమేశ్‌రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యమం సాధించిన రాకేష్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన చుక్క రాకేష్ ఏఈఆర్ కానిస్టేబుల్‌గా శిక్షణ పొంది, బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని, సోమవారం ఆయన్ను స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్ ,ఎండీ ఆఫ్సార్,మోర్తల సంతోష్‌రెడ్డి, బోడపట్ల రాజు, దాడిగే అనిల్ ,చిన్నం రాజు,ఎండీ జమాల్,ఎండీ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-తుర్కపల్లి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు.సోమవారం తుర్కపల్లి మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న డేటా ఎంట్రీని పరిశీలించి మాట్లాడారు.40 కంప్యూటర్ల ద్వారా డేటా ఎంట్రీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.డేటా ఆపరేటర్స్ ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్స్ సహకారంతో ఖచ్చితమైన సమాచారాన్ని కంప్యూటర్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 25,26 తో ముగుస్తుందని తెలిపారు. ఇప్పటివరకు సర్వే చేయించుకొని వారు సంబంధిత గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించి సర్వే చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎంపీఓ వెంకటేశ్వర్లు ,సూపరింటెండెంట్ వినోద్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ అశోక్, శ్రీనివాస్, ఏఈలు అనంతరెడ్డి, మనోహర్‌బాబు, ఏవో ఉమాశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ కల్పన,ఆర్ఐ జహంగీర్, కంప్యూటర్ డేటా ఆపరేటర్స్ పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి

నవతెలంగాణ-హాలియా



కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కుల రాజకీయాలకు తెర లేపుతూ.. రాష్ట్ర నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్న తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు బొంగరాల యేసురాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కులాలకు,మతాలకతీతంగా పోటీ చేసి పార్టీ ఓట్లతో ఎమ్మెల్సీగా విజయం సాధించి,కుల రాజ్యకీయాలకు తెరలేపి, బీఆర్‌ఎస్ అభ్యర్థులు రాసిన స్క్రిప్ట్ చదువుతూ జానారెడ్డి పైన విమర్శలు చేయడం స్థాయి కాదన్నారు. ఆయన హయంలో బీసీ ,ఎస్సీ, ఎస్టీలను రాజకీయ ప్రజా ప్రతినిధులుగా నియమించిన చరిత్ర తెలుసుకోవాలన్నారు. ఇతర కులాల ఓట్లు వద్దు అనడం కాదు,నీకు దమ్ముంటే తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సీనియర్ నాయకులు జహంగీర్, నాయకులు మాధ వంశీ, ఏకుల గణేష్, పాలడుగు సందీప్, అబ్బగోని శివ, మేడిపల్లి ఉమేష్ పాల్గొన్నారు.

ఎర్రజెండాను ఆదరించి ప్రజా పోరాటాలను బలపరచండి

నవతెలంగాణ-నకిరేకల్

ఎర్రజెండాను ఆదరించి ప్రజాపోరాలను బలపరచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం పట్టణంలో ఆ పార్టీ జిల్లా 21వ మహాసభ సందర్భంగా ఇంటింటికి తిరిగి సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతున్న పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాలకులు మారిన వారి విధానాలు మారడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు బహు రోజు ఇందిరా, సాకుంట్ల నరసింహ, వంటపాక కృష్ణ, చెన్నబోయిన నాగమణి, తడిసిన శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎర్రజెండా జాతరకు తరలిరండి

నవతెలంగాణ-చిట్యాల

డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) ఎర్రజెండా జాతరకు వేలాదిగా తరలి రావాలని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో



సిపిఐ(ఎం) పార్టీ నల్లగొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటికి సీపీఐ(ఎం) ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగ హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల కోసం, రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని నిరంతరం పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు అరూరి శ్రీనివాస్, కోనేటి రాములు, చిన్నకాపర్తి గ్రామ శాఖ కార్యదర్శి ఈరమల్ల వెంకటేశం, నాయకులు రూపని ఇద్దయ్య,శిరస్సు హనుమయ్య రుద్రారపు భిక్షం, బొడ్డు నరసింహ, చిలివేరు పరమేష్, మామిడి ఇంద్రమ్మ, మామిళ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి



డిసెంబర్ నెలలో జరిగే సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన కోరారు. సోమవారం మండలంలోని శెట్టిపాలెం, రావు వారిగుడెం గ్రామంలో మహాసభ ప్రచార నిర్వహిస్తూ విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4వ తేదీలలో నిర్వహించే జిల్లా మహాసభలను కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిరుమల్ల బిక్షం, కోడి రెక్క వెంకన్న, పెంటమల్ల సుకన్య కోడి రెక్క మట్టయ్య నిమ్మల మిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న హన్యానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



అంతర్జాతీయ అమెరికన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వారు లెజెండర్ వరల్డ్ లీడర్‌షిప్ అవార్డును విద్య, వైద్యం, సమాజ సేవలకు గుర్తింపుగా మిర్యాలగూడకు చెందిన ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అందుకున్నారు. తమిళనాడులోని తిరుచనపల్లిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రముఖుల చేతులమీదుగా ఆయన అవార్డును, భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందిన ప్రశంసపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొడ్డు భిక్షం మృతి

నవతెలంగాణ-వేములపల్లి



మండలకేంద్రంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొడ్డు భిక్షం(90) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆయన భౌతిక కాయాన్ని ఆ పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం తెలిపారు. బొడ్డు భిక్షం పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. సంతాపం ప్రకటించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, మట్టయ్య, వెంకన్న, మిన్నయ్య, సుకన్య ఉన్నారు.

29న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



నవంబర్ 29 ,30, డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేటలో జరగనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఈ నెల 29న సూర్యాపేటలోని గాంధీ పార్క్ లో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరగనున్న పార్టీ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం ,మండల కార్యదర్శి పోలోజు సైదులు ,మండల నాయకులు కల్లేపల్లి భాస్కర్ ,మద్దెల కోటయ్య ,కొంపెల్లి నాగయ్య బొబ్బిలి మీనయ్య, నాయకులు వెంపటి మల్లయ్య ,ఉబ్బని వీరయ్య, ఎల్లయ్య, వీరయ్య, రామ్మూర్తి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-అర్వపల్లి

మహబూబాద్ గిరిజన ధర్నాకు వెళ్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తుంగతుర్తి నియోజకవర్గం సూర్యాపేట నుండి అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా పలువురు నాయకులు



ఆయనకు పూలమాలు వేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు ఖడ్గాని బహూకరించారు. మాజీజెడ్పిటిసి దావుల వీరప్రసాద్ ఆయన సతీమణి దావుల మనిషా కేటీఆర్ మహబూబాబాద్ బయలుదేరారు. స్వాగతం పలికిన వారిలో తుంగతుర్తి సూర్యాపేట శాలిగౌరారం తిరుమలగిరి మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీ టి లు, గ్రామాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | నవంబర్ 26, 2024 | www.navatelangana.com

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగామాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

దేవాదుల కాల్వ ప్రాజెక్టుకు భూసేకరణ పరిశీలన

నవతెలంగాణ - తిరుమలగిరి



మండలంలోని 10 ఆర్ తిరుమలగిరి 11ఆర్ మాలిపురం దేవాదుల కాల్వ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను ఆర్డీవో ఆర్. వేణుమాధవరావు సోమవారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.హరి ప్రసాద్ ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్ శర్మ, ఈఈ కమలాకర్, ఆర్ఐ మగ్దుం బాబా సర్వేయర్ అలెన్ జోసెఫ్ పాల్గొన్నారు.



చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-తుర్కపల్లి

రైతులు పండించిన చివరి ధాన్యం గింజవరకు కొనుగోలు చేస్తామని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలుకేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని అధికారులకు, మిల్లర్ లను ఆదేశించారు. రైతుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లను నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపాలన్నారు. మిల్లర్లు లారీలలో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దించుకోవాలన్నారు. రైతులకు ట్రక్‌షీట్ తొందరగా ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు సకాలంలో అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీల్లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యానాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వికలాంగులకు రూ.6000 పెన్షన్ ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



వికలాంగుల పెన్షన్ రూ.6000 లకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని కోరుతూ ఎన్‌పీఆర్డీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ పరిపాల అధికారి జగన్మోహన్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు సుర్పంగ ప్రకాష్, జిల్లా ప్రధానకార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6000 పెంచుతామని, వృద్దులు, వితంతువుల పెన్షన్ రూ.4000 పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్రవైకల్యం కలిగిన వికలాంగులకు రూ.25,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి, వాటి భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రాల్లో నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, భువనగిరి డివిజన్‌కార్యదర్శి గడ్డం యాదగిరి, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు తుంగ భూపాల్‌రెడ్డి డివిజన్ కార్యదర్శి ఏర్పుల శివయ్య, ఆలేరు డివిజన్ కార్యదర్శి మెరుగుబాబు, ఆలేరు డివిజన్ అధ్యక్షులు కొలనుపాక నాగయ్య భువనగిరి మండల అధ్యక్షులు కేతావత్ మురళి, ఎన్‌పీఆర్డీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యామ్‌సుందర్, చౌటుప్పల్ మండలాధ్యక్షులు సంజీవ, శంకర్, జిల్లా నాయకులు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, నాగునర్సింహ, కుల్సోత్ అనసూయ, కన్నబోయిన మంగమ్మ, బోల భిక్షపతి, వెంకటేశం, ఉన్న శ్రీధర్, పల్లెర్ల జంగయ్య, దిడ్డికాడి వెంకటేశం పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు విధిగా హాజరుకావాలి

- టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు
- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం లోపాలు వద్దు మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు . జిల్లా వ్యాప్తంగా తాను కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆహారాన్ని తనిఖీ చేయడం జరిగిందని, అన్ని పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పక్కాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులకు అభినందనలు తెలియజేశారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకై అనుమతులు

జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకై వచ్చిన దరఖాస్తులను. జిల్లా కలెక్టర్ సమీక్షించి కమిటీ ద్వారా అనుమతులు ఇచ్చారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించాలి

అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ సూచించారు.. ఈ సమావేశంలోడిఆర్ఓ అమరేందర్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి(52) మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు

నేడు ప్రజా పాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఎంపీడీఓ జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.



వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారున్ని అభినందించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి 50కేజీ ల విభాగం బాలుర వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో బ్రాంజ్ మెడల్ మెడల్ సాధించిన నల్గొండ పట్టణంలోని డైట్ స్కూల్ విద్యార్థి షేక్ జునైద్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిప్తాఠి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు . ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి దగ్గుబాటి విమల, వ్యాయామ ఉపాధ్యాయులు మమ్మద్ అశ్రఫ్, మమ్మద్ నాజిం తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ స్థాయిలో సెలెక్టైన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

అండర్ 14 అండర్ 17 నేషనల్ స్థాయిలో మండలంలోని కుర్మేడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులును సోమవారం కురుమేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం ఆధ్వర్యంలో దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే నేనావత్ బాల నాయక్ తో ఘనంగా సన్మానించారు. అనంతరందేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని వారన్నారు. అనంతరం కుర్మేడు గ్రామనికి చెందిన జి కార్తీక్ ఎస్ మనిషా వి దేవి శ్రీ హాయ్ చందన వాలీబాల్ లో కే ముఖేష్ బాడీ బిల్డర్ లో 3 స్థానంలో టీ మనీ సెలెక్ట్ కావడం జరిగింది వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిక్కొండ సాయిరాం,గౌని నరసింహ, బుర్రి జంగయ్య, ఎండి ఖలీల్, అనంతుల పవన్, నారమెని రాజు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వల్లాలలో మహా పడిపూజ కార్యక్రమం

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలోని వల్లాల గ్రామంలోని శ్రీ పార్వతి శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో శివ స్వాముల మహా పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూపతి ఉపేందర్ గౌడ్ నిర్వహించిన ఈ కార్యక్రమం లో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలందరూ దైవ భక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐతగోని వెంకన్న,మామిడి సర్వయ్య,వల్లాల గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్ల పల్లి రవీందర్,మాదగోని నాగయ్య,భూపతి వెంకటేశ్వర్లు,రాగి దావీదు,బొడ్డు పరమేష్, ఎడ్ల శేఖర్ రెడ్డి,కట్టగూరి వెంకన్న, కొంపల్లి వెంకన్న,బోడిగ నాగయ్య పురోహితులు రామలింగయ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి డిగ్రీ సెమిస్టర్ల పరీక్షలు వాయిదా

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో మంగళవారం జరగవలసిన డిగ్రీ మూడు, ఐదు సెమిస్టర్ల కేవలం ఒకే ఒక్క పరీక్ష వాయిదా వేసి తిరిగి డిసెంబర్ 12న నిర్వహించనున్నట్లు సి ఓ ఈ. డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈనెల 28 నుండి జరగనున్న డిగ్రీ పరీక్షలు యధాతధంగా జరగనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ను సందర్శించవలసిందిగా కోరారు.

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలి

నవతెలంగాణ-మునుగోడు

రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలి అని పంచాయతీరాజ్ డి ఇ ఇ నాగేశ్వరరావు కాంట్రాక్ట్ కు సూచించారు. సోమవారం మండలంలోని జమస్తాన్ పెల్లి అడ్డరోడ్డు నుండి గుండ్లోరిగూడెం వరకు చేపడుతున్న బీటీ రోడ్డుకు పోస్తున్న మట్టి నాణ్యతను, రోడ్డు పనులను పరిశీలించారు. నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రోడ్డు నాణ్యతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కాంట్రాక్టర్కు సూచించారు. ఈ కార్యక్రమంలో జంగిలి నాగరాజు ,బొల్లం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు తూట్లు పొడచొద్దు

- టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలు పేద బడుగు బలహీన వర్గాలకు అందరికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమని దానికి తూట్లు పొడిచేలా మాల సోదరులు వ్యవహరించడం సరికాదని టీఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీలలో 59 ఉపకులాలు ఉంటే వారికి రిజర్వేషన్లు అందడం లేదని అందుకే వారంతా ఎస్సీ వర్గీకరణ కోరుతున్నారన్నారు. అసలు మాల సోదరులు ఎస్సీ వర్గీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో చెప్పాలని, బహిరంగ చర్చకు వచ్చి సమాధానం ఇవ్వాలన్నారు. మాదిగలు ఎవరికి వ్యతిరేకం కాదని వ్యక్తిగత కక్షలతో మాల సోదరులు వ్యవహరించి ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడడం సరికాదన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగ ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించడం జరుగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన మరుక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని హామీ ఇచ్చి నేటి వరకు చేయడం లేదన్నారు. మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బొడ్డు సైదమ్మ, , పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మల్సూర్, ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లె అశోక్, మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మీసాల గౌతం, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన
గౌరవ ఐదవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్ట్, మిర్యాలగూడ నందు
G.W.O.P. No 10 of 2024

మధ్యన:
నాగటి కట్ట గీతాంజలి ... వాది
మరియు
నాగటి @ రామలింగయ్య & ఇతరులు ... ప్రతివాదులు

To
1) నాగటి రామలింగయ్య తండ్రి నాగటి రాములు, వయస్సు: 35 సంవత్సరములు, వృత్తి: వ్యవసాయము & పెయింటర్, నివాసము: తమ్మడపల్లి గ్రామము, పెద్దవూర మండలం, నల్లగొండ జిల్లా.
2) ఎవరికి సంబంధించితే వారు

పైకేసులో వాది, ప్రతివాదులు అయిన మీపై మైనర్ గాగలిగిన తమ సంతానానికి వారి ఆస్తులకు గార్డియన్‌గా తనను నియమించి, వారి సంరక్షణ బాధ్యతలు చూసుకొనుట కొరకు సదరు వాది కోర్ట్ నందు దావా వేసి ఉన్నారు. ఇట్టి కేసులో పై విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు గాని, అభ్యంతరాలు గాని ఉన్న యెడల గౌరవ కోర్ట్ వారి ముందు తేది: 04-12-2024 నాడు ఉదయం 10.30 గంటలకు ప్రత్యక్షంగా కాని, లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు, ఆక్షేపణలు తెలుపుకోగలరని ఈ పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాదులుగా ఉన్న మీకు తెలియజేయునది. తేది: 04-12-2024 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవ కోర్ట్ వారి ముందు మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని పూర్తి ఆధారాలతో హాజరై ఇట్టి దావాలో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలుపుకోగలరు. లేని యెడల పై దావాలో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// కోర్ట్ వారి అనుమతితో //

ఇట్లు
గూడూరు శ్రీనివాసరావు,
న్యాయవాది, మిర్యాలగూడ
సెల్: 99855 39001

స్థలం: మిర్యాలగూడ,
తేది: 25-11-2024

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు: మిర్యాలగూడ
ఓ.యస్.నెం. 37 ఆఫ్ 2024

మధ్యన :
సుధా సుబ్రమణ్యం ...వాది
మరియు
గట్టిగొర్ల రవి కుమార్ ... ప్రతివాది

పైన తెలిపిన వాది సుధా సుబ్రమణ్యం, ప్రతి వాది గట్టిగొర్ల రవి కుమార్ పైన తెలిపిన గౌరవ కోర్టు నుందు రికవరీ ఆఫ్ మనీ కొరకు దావా వేసి యున్నారు. ప్రతి వాది గట్టిగొర్ల రవి కుమార్ తండ్రి యాదయ్య వయస్సు: 40 సం॥లు నివాసం: బజాజ్ షోరూమ్ ఎదురుగా, సాగర్ రోడ్, మిర్యాలగూడ టౌన్ మరియు మండలము, చిరునామాకు నోటీసులు పలుమార్లు పంపిన కూడా తామీలు కానందున గౌరవ కోర్టు పత్రికా ముఖంగా బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయమని ఆదేశించినారు. కావునా మీరు తేదీ. 29-01-2025 నాడు పైన తెలిపిన గౌరవ కోర్టువారి ముందు వ్యక్తిగతంగా గానీ, న్యాయవాది ద్వారా హాజరు కమ్మని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయనైనది. పైన తెలిపిన తేదీనాడు మీరు కోర్టు ముందు హాజరు కాని పక్షముంలో, మీ పరోక్షములో గౌరవ కోర్టువారు మీ యొక్క గైర్హాజరు నమోదు చేసిన ఏకపక్షముగా తీర్పు వెలువరించెదరు. కావునా మీరు సదరు తేదీనాడు గౌరవ కోర్టు నందు హాజరుకమ్మని ఈ యొక్క పత్రిక ప్రకటన జారీ చేయనైనది.

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
గోదల వెంకటరెడ్డి
అడ్వకేట్,
ఇం.నెం. 28-723, సబ్‌జైల్ ఎదురుగా, మిర్యాలగూడ.

తేదీ : 25-11-2024
మిర్యాలగూడ.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S. No. 93 OF 2024

Between:
Pothkanoori@ Pothkanuri Srinivas and others .....*Plaintiffs*
AND
To Whosoever it may concern and others .....*Defendants*
To
To Whosoever it may concern and others

NOTICE

That the above case is filed by the Plaintiffs against the defendants for Declaration to declare the plaintiffs as the Legal Heirs of Late Pothkanuri @ Pothkanoori Sathaiah, S/o Late Chandraiah and also to declare the plaintiffs as the owners and possessors of the suit shedule property and said matter is posted on 02-12-2024 for your appearance. If you fail to appear on 02-12-2024 at 10:30 A.M. before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//

S.SREEKANTH
Advocate: Bhongir

మహారాజశ్రీ పిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
O.S No. 203 of 2024

Between:
వంగపల్లి శ్రీనివాస్ మరియు ఇతరులు .....వాదులు
మరియు
వంగపల్లి రఘువీర్ మరియు ఇతరులు .....ప్రతివాదులు

To,
ఎవరికి సంబంధించితే వారికి

పై వాదులు తమను తమ తల్లి గారయిన **వంగపల్లి వజ్రమ్మ** యొక్క వారసులుగా డిక్లేర్ చేయమని పై కేసును పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. ఆ కేసును తేదీ.17-12-2024 కి వాయిదా వేసినారు కావున ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరము ఉన్న యెడల తేదీ.17-12-2024 న ఉదయం. 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై దావాను గౌరవ కోర్టు వారు చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
తాళ్లపల్లి సత్యనారాయణ,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
A.S No. 31 of 2022

Between:
చిలుముల మణెమ్మ .....అప్పిలెంట్
మరియు
బొజ్జ ప్రమీల .....రెస్పాండెంట్

To,
బొజ్జ ప్రమీల, భర్త: దేవయ్య వయస్సు: 45 సంవత్సరములు, వృత్తి: గృహిణి, నివాసం: దాసాయిగూడెం గ్రామం, సూర్యాపేట మండలం మరియు జిల్లా .....రెస్పాండెంట్

పై అప్పిలెంటు మీపై పై నంబరు గల అప్పీల్ పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పై అప్పీలును తేదీ.20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేదిన ఉదయం. 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేక న్యాయ వాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్ట ప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

పత్రిక ప్రకటన
గౌరవనీయులైన 1ST అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానం, కోదాడ
I.A No. 249 OF 2024
IN
O.S No. 50 OF 2024

మధ్య
ముప్పరాజు వెంకటరామయ్య .....వాది
మరియు
రెడ్డిమల్ల సంజీవరెడ్డి .....ప్రతివాది

To,
రెడ్డిమల్ల సంజీవ రెడ్డి, తండ్రి: సత్యనారాయణ రెడ్డి, వయస్సు: 47 సం॥లు, వృత్తి: వ్యాపారం, ప్రస్తుత నివాసం: KPHB కాలనీ, కూకట్ పల్లి, హైదరాబాద్, శాశ్వత నివాసం: పాత పొల్యూషన్ చెక్‌పాయింట్, ఖమం X రోడ్, కోదాడ టౌన్ మరియు మండలం, సూర్యాపేట జిల్లా. Cell No 7396900369

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, 1ST అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టు, కోదాడ నందు మీ ముప్పరాజు వెంకటరామయ్య తండ్రి: నాగేశ్వర్ రావు, నివాసం: కోదాడ టౌన్ మరియు మండలం, సూర్యాపేట జిల్లా I.A.No. 249/2024 in OS. No. 50/2024 సివిల్ దావా వేసి ఉన్నారు. మీకు కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపిననూ వాటిని తీసుకోనందున కోర్టు ఉత్తర్వుల మేరకు మీరు తేది: 11-12-2024 న ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ సదరు కోర్టు నందు హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షంగా కేసు విచారణ చేయబడునని తెలియపరచనైనది.

ఇట్లు
గంధం కోదండపాణి
వాది తరపు న్యాయవాది
సూర్యాపేట జిల్లా.
కోదాడ, సెల్: 9398526542

కోదాడ
తేది: 25-11-2024

IN THE COURT OF 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KODAD
O.S. No. 271 OF 2024

BETWEEN:
1. K.Bhavani @ Subhadra
2. K.Rama Rao .....*Plaintiffs*

AND

1. Thota Padma
2. To Whom-so ever it may concern .....*Defendants*

That the plaintiffs file the suit for declaration of plaintiffs No.1&2 as Legal Heirs of one Kokku Sathya Narayana, S/o. Saidaiah, R/o. Dorakunta Village, Kodada Mandal, Suryapet Dist.

With this Regards any person is having any objections to declare the legal heirs of the plaintiffs and aggrieved persons to give objection in person through is coussel in the above Court on. 05-12-2024 at 10:30 A.M. If any objections is not received that the Hon"ble Court is above plaintiffs as legal heirs said Kokku Sathya Narayan and further steps may be ordered.

//BY COURT ORDERS//

Nagubandi Krishna Murthy
Advocate & Notary
Kodada Town and Mandal,
Suryapet Dist.
Cell No. 9848256389

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 360 of 2021
IN
O.S No. 43 of 2017

Between:
సున్నపోజు సోమయ్య మరియు ఇతరులు .....పిటీషనర్లు/వాదులు
మరియు
సున్నపోజు నర్సయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To,
1. సున్నపోజు సోమనర్సయ్య, తండ్రి: లేట్ చంద్రయ్య, వయస్సు: 50 సంవత్సరములు, నివాసం: సుందర్ నగర్, చర్చి కాలనీ, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా,
2. పడకంటి. స్వరూప, భర్త: రమేశ్ వయస్సు: 46 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
3. సుట్టుపోజు సులోచన, భర్త: వెంకన్న, వయస్సు: 45 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
4. పర్వతగిరి లక్ష్మమ్మ, భర్త: లేట్ అంజయ్య, వయస్సు: 50 సం॥లు, నివాసం: రాపాక గ్రామం, మోత్కూర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా
5. సున్నపోజు శంకరయ్య, తండ్రి, లేట్ నర్సయ్య, వయస్సు: 46 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
6. సున్నపోజు వెంకట చారి, తండి, లేట్ నర్సయ్య, వయస్సు: 44 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా **(R-16 to R-21)** ......రెస్పాండెంట్లు

పై పిటీషనర్లు/వాదులు మీపై మరియు మరి కొందరిపై పై నంబరు గల పిటిషన్ను పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పె కేసును తేదీ.20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటల కు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 364 of 2021
IN
I.A No. 186 of 2019
IN
O.S No. 43 of 2017

Between:
సున్నపోజు సోమయ్య మరియు ఇతరులు .....పిటీషనర్లు/వాదులు
మరియు
సున్నపోజు నర్సయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To,
1. సున్నపోజు సోమనర్సయ్య, తండ్రి: లేట్ చంద్రయ్య, వయస్సు: 50 సంవత్సరములు, నివాసం: సుందర్ నగర్, చర్చి కాలనీ, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా,
2. పడకంటి. స్వరూప, భర్త: రమేశ్ వయస్సు: 46 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
3. సుట్టుపోజు సులోచన, భర్త: వెంకన్న, వయస్సు: 45 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
4. పర్వతగిరి లక్ష్మమ్మ, భర్త: లేట్ అంజయ్య, వయస్సు: 50 సం॥లు, నివాసం: రాపాక గ్రామం, మోత్కూర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా
5. సున్నపోజు శంకరయ్య, తండ్రి, లేట్ నర్సయ్య, వయస్సు: 46 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
6. సున్నపోజు వెంకట చారి, తండి, లేట్ నర్సయ్య, వయస్సు: 44 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా **(R-16 to R-21)** .....రెస్పాండెంట్లు

పై పిటీషనర్లు/వాదులు మీపై మరియు మరి కొందరిపై పై నంబరు గల పిటిషన్ను పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పె కేసును తేదీ.20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటల కు మీరు స్వయంగా కానీ లేకన్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 363 of 2021
IN
I.A No. 186 of 2019
IN
O.S No. 43 of 2017

Between:
సున్నపోజు సోమయ్య మరియు ఇతరులు .....పిటీషనర్లు/వాదులు
మరియు
సున్నపోజు నర్సయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To,
1. సున్నపోజు సోమనర్సయ్య, తండ్రి: లేట్ చంద్రయ్య, వయస్సు: 50 సంవత్సరములు, నివాసం: సుందర్ నగర్, చర్చి కాలనీ, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా,
2. పడకంటి. స్వరూప, భర్త: రమేశ్ వయస్సు: 46 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
3. సుట్టుపోజు సులోచన, భర్త: వెంకన్న, వయస్సు: 45 సం॥లు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
4. పర్వతగిరి లక్ష్మమ్మ, భర్త: లేట్ అంజయ్య, వయస్సు: 50 సం॥లు, నివాసం: రాపాక గ్రామం, మోత్కూర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా
5. సున్నపోజు శంకరయ్య, తండ్రి, లేట్ నర్సయ్య, వయస్సు: 46 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా
6. సున్నపోజు వెంకట చారి, తండి, లేట్ నర్సయ్య, వయస్సు: 44 సం॥లు, నివాసం: నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా **(R-16 to R-21)** .....రెస్పాండెంట్లు

పై పిటీషనర్లు/వాదులు మీపై మరియు మరి కొందరిపై పై నంబరు గల పిటిషన్ను పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పె కేసును తేదీ.20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటల కు మీరు స్వయంగా కానీ లేకన్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 186 of 2019
IN
O.S No. 43 of 2017

Between:
సున్నపోజు సోమయ్య మరియు ఇతురులు .....పిటీషనర్లు/వాదులు
మరియు
సున్నపోజు నర్సయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To,
పడకంటి స్వరూప భర్త: రమేశ్ వయస్సు: 46 సంవత్సరములు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా **(రెస్పాండెంటు నెంబరు 17)** .....రెస్పాండెంట్లు

పై పిటిషనర్లు/వాదులు మీపై మరియు మరి కొందరిపై పై నంబరు గల పిటిషన్ను పై గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పై కేసును తేదీ.20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటల కు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగలరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సూర్యాపేట వారి సమక్షంలో
I.A No. 362 of 2021
IN
I.A No. 117 of 2017
in
O.S No. 43 of 2017

Between:
సున్నపోజు సోమయ్య మరియు ఇతరులు .....పిటీషనర్లు/వాదులు
మరియు
సున్నపోజు నర్సయ్య మరియు ఇతరులు .....రెస్పాండెంట్లు

To,
1. పడకంటి స్వరూప, భర్త: రమేశ్ వయస్సు: 46 సంవత్సరములు, నివాసం: ఫణిగిరి గ్రామం, నాగారం మండలం, సూర్యాపేట జిల్లా **(రెస్పాండెంటు నెంబరు-17),**
2, పర్వతగిరి లక్ష్మమ్మ, భర్త: లేట్ అంజయ్య, వయస్సు: 50 సం॥లు నివాసం: రాపాక గ్రామం, మోత్కూర్ మండలం, యదాద్రి భువనగిరి జిల్లా **(రెస్పాండెంటు నెంబరు-19)**

పై పిటిషనర్లు/వాదులు మీపై మరియు మరి కొందరిపై పై నంబరు గల పిటిషన్ను పె గౌరవ కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ అవి అందక తిరిగి వచ్చుచున్నవి. కావున పై గౌరవ కోర్టు వారు మీ హాజరు కొరకు పై కేసును తేదీ. 20-12-2024 న వాయిదా వేసినారు. కావున ఆ తేది న ఉదయం. 10:30 గంటల కు మీరు స్వయంగా కానీ లేక న్యాయవాది ద్వారా కానీ పై గౌరవ కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోగ లరు. లేని యెడల పై పిటిషన్ ను గౌరవ కోర్టు వారు మీ పరోక్షంలో చట్టప్రకారం తీర్పు చేయగలరు.

//గౌరవ కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
వి.వెంకటేశ్వర రావు,
రాధా కృష్ణ పత్తిపాక,
న్యాయవాదులు, సూర్యాపేట
సెల్: 9848202964

సమస్యలు పరిష్కరించండి : న్యాయవాదులు

- జిల్లా కలక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నల్లగొండ కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ లాయర్స్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవాదులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి మాట్లాడుతూ...నల్లగొండ జిల్లాలోని న్యాయవాదులతో పాటు తెలంగాణలోఉన్న న్యాయవాదులు అనేక సమస్యలతో ఇబ్బందులుపడుతున్నారని. ప్రత్యేకముగా జూనియర్ న్యాయవాదులు ఈవృత్తితో పోషించబడటము అతి కష్టముగా ఉన్నది అని పేర్కొన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం రూపొందించి అమలు చేయాలి. తెలంగాణా బార్ కౌన్సిల్లో నమోదయిన జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనము రూ 15,000 ఇవ్వాలి అని సెక్షన్ 35 (బి ఎన్ ఎస్ స్) (సెక్షన్ 41-A సిఆర్పిసి) రద్దుచేయాలని. డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు కనీస ధరతో కేటాయించాలని.న్యాయ స్థానములో కక్షి దారులకు కావలసిన అన్నీసౌకర్యాలు కల్పిస్తూ ,ఉన్న సౌకర్యాలు మెరుగుపర్చాలి. అని కోరారు. న్యాయ స్తానములలో కార్యకలాపాలు అన్నీ అధికారప్రాంతీయ భాష అయిన తెలుగును అమలు చేయాలన్నారు. న్యాయవాదులకు ఆరోగ్య భీమాను రూ.10,00,000కు పెంచాలని న్యాయవాదుల సంక్షేమము కొరకు రాష్ట్రప్రభుత్వము వంద కోట్లు కేటాయించాలి. జూనియర్ న్యాయవాదులకు లైబ్రరి కొరకు రూ. 50,000 రాష్ట్ర ప్రభుత్వము చెల్లించాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆ సంఘం కార్యవర్గ సభ్యులు. న్యాయవాదులు ఉన్నారు

98 శాతం సమగ్ర సర్వే పూర్తి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు భువనగిరి పురపాలక సంఘ పరిధిలో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరిగిందని, సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయ్యిందని తెలిపారు. భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని మీ ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా, మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100శాతం నమోదు కొరకు సహకరించగలరని కోరారు .ఇందులో భాగంగా సర్వేలో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలు సంబంధిత పురపాలక సంఘ కార్యాలయం నందు ఏర్పాటు చేయబడిన మొబైల్ నెం. 9000617727 చరవాణి ద్వారా సర్వే పూర్తి కాని విషయం తెలియజేసినచో, మీ ఇంటికి వచ్చి సర్వే చేయబడుతుందన్నారు.

రాజపేట మండలంలో 96శాతం ఇంటింటి సర్వే పూర్తి

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో రాజాపేట మండలంలో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ నాగవేణి తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.సర్వే సుమారుగా 96 శాతం పూర్తయ్యిందని, ఇందులో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు ఇంటి వద్దకు రాకున్నా, మీరు అందుబాటులో లేకపోవడం లేదా ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 10శాతం నమోదు కొరకు అందరు కూడా సహకరించాలని కోరారు. మిగిలిన కుటుంబాలు ఎవరైనా ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి,మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫోన్ 9989059041ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాలన్నారు.

నర్సాపురం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సోమవారం రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆవుల కిషన్ ఆకస్మికంగా సందర్శించారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం విద్యార్థులకు అందించాల్సిన మెనూ ప్రకారం వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

శివాలయాలలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో శివాలయాలలో, విష్ణు ఆలయాలలో, మండలంలోని కొలనుపాక సోమేశ్వరాలయం, శర్బనాపురం, గొలనుకొండ, తూర్పు గూడెం, మంతపురి, కొల్లూరు శివాలయాము తో పాటు, పలు గ్రామాలలోని శివాలయాలలో చివరి కార్తీక సోమవారం కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పంచామృతాలతో భక్తులు అభిషేకం నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో గ్యాధపాక మల్లేష్ మరణించగా, మృతుడి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.దశదిన కర్మకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, గాజుల వెంకటేష్, అచ్చిన భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డిని సన్మానించిన బొట్ల పరమేశ్వర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ గా ఇటీవల నియమితులైన, తెలంగాణ రాష్ట్రానికి చెందిన టిడిపి నాయకులు నన్నూరి నర్సిరెడ్డిని సోమవారం హైదరాబాదులోని ఆయన నివాసం వద్ద,ఆలేరు మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.శాలువా, పూలమాలలతో సన్మానించారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమని బహూకరించారు. టీటీడీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

భువనగిరి నుండి ఉప్పల్ వరకు డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రం నుంచి ఉప్పల్ వరకు ప్రత్యేకంగా డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. భువనగిరి కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ నిత్యం వేలాదిమంది ప్రయాణికులతో, కిక్కిరిసిన జనంతో ఉంటుందన్నారు. తగినన్ని ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎక్కువగా బస్ ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. అదనంగా ఆర్టీసీ డీలక్స్ బస్సులు ఏర్పాటు చేస్తే పురుషులు, మహిళా ఉద్యోగులు సులువుగా ప్రయాణం చేస్తారని, దీంతో ఆర్టీసీకి కొంత ఆదాయం కలుగడంతో పాటు ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. జిల్లాకేంద్రానికి సమీపంలో ఉన్న పుణ్యక్షేత్రాలు యాదగిరిగుట్ట, స్వర్ణగిరి దర్శనం కోసం ఈమధ్య మహిళా భక్తులు తాకిడి పెరిగిందన్నారు. పురుషుల ఆర్టీసి ప్రయాణం ఇబ్బందిగా మారిందని అన్నారు. జనగాం, హన్మకొండ, వరంగల్ డిపోలకు చెందిన బస్సులు ఎక్కువగా బైపాస్ నుండి వెళ్ళిపోవడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆరు మాసాల కింద నల్గొండ, వరంగల్, హైదరాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌లతో, సుమారు పది డిపోలకు చెందిన డిపో మేనేజర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు, సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆరు నెలలు గడిచినా ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. మరొకసారి సమావేశం నిర్వహించి ప్రయాణికుల ఇబ్బందులు పడకుండా చూడాలని, అదనంగా డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వాసెక్టమీ పక్షోత్సవాల అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నేరేడుచర్ల

వాసెక్టమీ పక్షోత్సవాల సందర్భంగా అవగాహనా సదస్సు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి.నాగిని ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 28 నుండి డిసెంబర్ 4 వరకు పక్షం రోజులపాటు జరిగే వాసెక్టమీ పక్షోత్సవాలలో ఒకరు లేక ఇద్దరూ లేక ముగ్గురు సంతానం కలిగి ఉండి, పిల్లలు కలగకుండా మగవారు వాసెక్టమీ చేయించుకోవాలని తెలిపారు. ఆడవారి కంటే మగవారు చేయించుకోవడం చాలా తేలికగా ఉంటుందని,వాసెక్టమీ తర్వాత కూడా అన్ని రకాల పనులు చేసుకోవచ్చని, బరువులు పట్టవచ్చని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. ఆశాలు, ఏఎన్ఎంలు వారికి అవగాహన కల్పించి వాసెక్టమి కేసులు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలోని హుజూర్ నగర్, కోదాడ ఏరియా హాస్పిటల్స్ లో ,జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో సూపర్‌వైజర్ కే ధనమ్మ హెల్త్ అసిస్టెంట్ జీఎం నరసయ్య ఏఎన్ఎంలు ఎన్ విజయ సుశీల, ఎం రేణుక, జి సరిత, బి నాగమణి, ఆర్ నాగేంద్ర, ఎన్ విజయనిర్మల, పి భూలక్ష్మి, జి శిరీష, బి క్రాంతి మరియు ఆశాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు తగిన గుర్తింపు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ పార్టీలోనే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అందుకు తానే ఒక ఉదాహరణ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందని అన్నారు.తాను కాంగ్రెస్ పార్టీలోనే సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు.తాను పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పదవి ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేలుకు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్ రెడ్డి,ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, చెవిటి వెంకన్న,తిరుమలప్రగడ కిషన్ రావు,గుడిపాటి నరసయ్య,గుడిపాటి సైదులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అనోక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు శంకర్, మాచర్ల అనిల్,ఆనంద్,పోలేపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మడేలేశ్వర స్వామి గుడి స్థలదాతకు సన్మానం

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామి గుడి స్థలదాత అయిన మైలార్‌శెట్టి చిన్న ఎల మందయ్య జానకమ్మ చేతుల మీదగా సోమవారం శంకుస్థాపన చేయడం జరిగినదని ఆలోచన ఫౌండేషన్ చైర్మెన్ మొలుగూరి నాగరాజు తెలిపారు గుడి నిర్మాణానికి దాతగా మైలార్శెట్టి భిక్షమయ్య కనకమ్మ కుమారులు మైలార్‌శెట్టి కృష్ణయ్యసుజాత, మైలార్శెట్టి భాస్కర్, రాజేశ్వరి అందించనున్నట్లు తెలిపారు గతంలో ప్రాథమిక పాఠశాలకు ఆర్థికసాయం ం అందించిన మైలారుశెట్టి ఎలమందయ్య దంపతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మూసి శ్రీనివాస్,రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు పారెల్లి మహేష్, రాంబాబు, భిక్షం, వెంకన్న, సీతారాములు, శంకర్, సోమశేఖర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వద్దు..కలిసి ఉంటేనే ముద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సీ వర్గీకరణ వద్దు, కలిసి ఉంటే ముద్దు, నినాదంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో, ఆలేరు మండలం కొలనుపాక గ్రామం లో హలో మాల, చలో హైదరాబాద్ డిసెంబర్ 1 న జరిగే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభ విజయవంతం కోరుతూ వాల్ పోస్టర్‌ను నాయకులు డి. సత్యం, జిల్లా అధ్యక్షులు కె. రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాలలు, మాల ఉపకులాలను తక్కువగా చుపుతు, మా పైన విషం చిమ్ముతూన్న నాయకులకు బుద్ధి చెప్పే విధంగా తెలంగాణ రాష్ట్ర లో 10 లక్షల మంది తో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మాలలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తుంగకుమార్, పి.లింగమయ్య, పి .బంగారయ్య, బి.సంతోష్, కె.వెంకటేశ్, జి. సత్యనారాయణ, ఎం. సత్తయ్య, ఎం. సరేష్ , బి. అయిలయ్య, పి.యాదగిరి, జి.కార్తీక్, జె.యుగంధర్, బి.ప్రమీల, దివ్య, మాధవి, మల్లమ్మ, బాలమణి పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి నూతన ఆలయ శంకుస్థాపన, భూమిపూజ

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి సోమవారం, ఆంజనేయస్వామి నూతన ఆలయ శంకుస్థాపన భూమి పూజలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన పాల్గొని, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎడ్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దేవాలయంలో బుసిరెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలోని బోనూతల గ్రామంలోశ్రీ హనుమాన్ గాయత్రి యజ్ఞ మహోత్సవానికి బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, గాసిరాం తండా మాజీ సర్పంచ్ దశ్రు నాయక్, మారుపాక వెంకటయ్య స్వామి, మర్రిపెద్ది పృథ్వి రాజ్ రెడ్డి,కర్నాటి యాదగిరి,సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుమలనద స్వామి విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ-గుడిపల్లి

మండలంలో భీమనపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమన తిరుమలనాథ స్వామి గుట్టపైన, తిరుమలనాథ స్వామి ఆంజనేయస్వామి ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల విగ్రహాల దాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తిరుమలనాథస్వామివారి కళ్యాణం, మహాయజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం మహా అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

ఎల్ఈడి లైట్లు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

బొమ్మలరామారం మండలంలోని లక్ష్మీ తండా గ్రామపంచాయతీ గల దేవుని తండా,భూక్యాతండాలో సోమవారం 30 ఎల్ఈడి లైట్లును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో తండాలో లైట్లు అందజేయడం జరిగిందని కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సింగర్తి మల్లేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్, మండల పార్టీ ఎస్టీ అధ్యక్షులు నరసింహ,గ్రామ శాఖ బలరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.